
ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## నా హయాంలో భారత్‌తో బంధం బలోపేతం

రక్షణ, సహకారరంగాల్లో
వ్యూహాత్మక భాగస్వామ్యం
అమెరికా వస్తున్న మోదీతో తప్పకుండా భేటీ అవుతా
మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ
అధ్యక్ష అభ్యర్థి ట్రంప్ వెల్లడి
అధ్యక్ష పదవికి పోటీ చేయడం
ప్రమాదకరమని వ్యాఖ్య

2లో..

సంపుటి: 2 | సంచిక: 161 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 19 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం

ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం
మహిళలు, పెట్టుబడిదారులకు ప్రోత్సాహం
ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కోసం కృషి
స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు శిక్షణ
ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ఆవిష్కరణలో సీఎం రేవంత్





హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ%-%2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఎంఎస్ఎంఈ పాలసీ%-%2024ను ఆవిష్కరించాం. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వచ్చాయి. చైనాతో పాటు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టాని వ్యాపార వేత్తలు భావిస్తున్నారు. తెలంగాణ వడ్డించిన విస్తరి లాంటిది. పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణానే బెస్ట్ ప్లేస్ అన్నారు. తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ..మిగతా 2లో

## నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి

### అనుమతి లేకుండా నిర్మించడంపై హైకోర్టు ఆగ్రహం



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయాలని తెలంగాణ హైకోర్టు అధికారులను ఆదేశించింది. నల్గొండలోని ఆఫీస్‌ను పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలని స్పష్టం చేసింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ ఆఫీస్‌ను రెగ్యులరైజ్ చేసేలా అధికారులను ఆదేశించాలన్న పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అనుమతి తీసుకోకుండా ఆఫీస్ కట్టి... ఇప్పుడు రెగ్యులరైజ్ చేయాలని అడగడం ఏంటని ప్రశ్నించింది. అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన ఆఫీస్‌ను 15 రోజుల్లో కూల్చేయాలని స్పష్టం చేసింది. దీంతోపాటు దానికి అయ్యే ఖర్చును నష్టపరిహారం రూపంలో లక్షరూపాయలను బీఆర్ఎస్ పార్టీ చెల్లించాలని తేల్చి చెప్పింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లోగా కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. పార్టీ కార్యాలయాన్ని రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో ..మిగతా 2లో



## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినేట్ ఓకే

### రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఆమోదం

రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): : దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే కోవింద్ కమిటీని వేసి నివేదకి రూపొందించారు. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని ..మిగతా 2లో



## చంద్రయాన్ 4 మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

చంద్రుడి నుంచి మట్టి రాళ్లు తెచ్చేలా ప్రణాళిక
2040లోగా మానవుడు వెళ్లి తిరిగి వచ్చేలా పరిశోధనలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): కేంద్ర కేబినెట్ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. చంద్రయాన్ 3తో భారత్ సక్సెస్ సాధించగా.. ఇదే సిరీస్‌లో చంద్రయాన్ 4 మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. చంద్రయాన్ 3తో భారత్ చంద్రుడి దక్షిణ ధృవంపై విజయవంతంగా ల్యాండింగ్ చేసి సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు చంద్రయాన్ 4 మిషన్ ద్వారా చంద్రుడి సౌత్ పోల్ మీద నుంచి శాంపిల్స్ సేకరించి భారత్ కు తీసుకురావడం, చందమామ నుంచి చంద్రయాన్ 3 నుంచి అవసరమైన టెక్నాలజీని సైతం తిరిగి తేవాలని కేంద్ర భావిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం బుధవారం నాడు సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. చంద్రుడి మీదకి వెళ్లడంతో పాటు అక్కడి నుంచి భూమికి తిరిగొచ్చేలా టెక్నాలజీని చంద్రయాన్ 4లో అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ చంద్రయాన్-4 ద్వారా 2040 నాటికి చంద్రునిపై ల్యాండింగ్ కావడంతో పాటు అక్కడి నుంచి శాంపిల్స్ సేకరించి, రక్షితంగా తిరిగి భూమికి తిరిగి రావడం టాగంట్. 2035 నాటికి భారత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసేందుకు కేబినెట్‌లో ..మిగతా 2లో

## కాశ్మీర్‌లో ప్రశాంతంగా పోలింగ్

### 59శాతం పోలింగ్ నమోదు



శ్రీనగర్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): జమ్మూకశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దాదాపు 59శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల ముఖ్య కమిషనర్ పీకే పోలె వెల్లడించారు. కిశ్త్వాడ్‌లో అత్యధికంగా 77శాతం, పుల్వామాలో అత్యల్పంగా 46శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. అన్ని చోట్లా ఓటింగ్ పక్రియ ప్రశాంతంగా జరిగిందన్న ఆయన.. ఎక్కడా రీపోలింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా.. తొలి దశలో 24 స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 24 అసెంబ్లీ స్థానాల్లో దాదాపు 23లక్షల మంది ఓటర్లు 219 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సెప్టెంబరు 25 రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## పరారీలో ఉన్న డ్యాన్స్ మాస్టర్

బృందాలుగా గాలిస్తున్న పోలీసులు
జానీది లవ్ జిహాదీ కేసన్న బిజెపి మహిళామోర్చా



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): జానీ మాస్టర్ పై పోక్సో యాక్ట్ కింద కేసు నమోద్కెంది. ఇప్పటికే బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకటనను పోలీసులు రికార్డ్ చేసినట్లుగా తెలుస్తోంది. మైనర్‌గా ఉన్న సమయంలోనే జానీ ముంబై హెూటల్‌లో తనపై అత్యాచారం చేసినట్లుగా బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు జానీ కేసులో ఎఫ్ఐఆర్‌లో పోక్సో చట్టాన్ని ..మిగతా 2లో

## కాంగ్రెస్ ఖాతాలో కెసిఆర్ పాలనలో అభివృద్ధి

గొప్పలు చెప్పుకోవడం శోచనీయమన్న హరీష్ రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): కేసీఆర్ పాలనలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి, భారాస సాధించిన విజయాలను.. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాల్లో వేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం శోచనీయమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు 'ఎక్స్' వేదికగా విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఎంఎస్ఎంఈలు ఎంతో అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఎంఎస్ఎంఈలు మూతపడ్డా.. తెలంగాణ రాష్ట్రంలో అనుసరించిన ఐపాస్ లాంటి విధానాలు ఎంఎస్ఎంఈలను దృఢంగా నిలిపాయని గుర్తు చేశారు. పెట్టుబడుల్లో 115 శాతం పెరుగుదలతో దేశంలో అగ్రగామిగా నిలవడంతో పాటు, ఉద్యోగాల కల్పనలో రాష్ట్రం 20 శాతం వృద్ధిరేటు సాధించిందని గుర్తు చేశారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు 30 శాతం ఉద్యోగ అవకాశాలు లభించాయని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈ రంగంలో స్థిరమైన వృద్ధి నమోదు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భారాస పాలనలో సాధించిన ఘనతను వారి ఖాతాలో వేసుకుంటూ గొప్పలు చెప్పుకొంటోందని విమర్శించారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి చేసిన కృషి, భవిష్యత్తు కార్యాచరణ ఏంటో చెప్పకుండా గత ప్రభుత్వ విజయాలతో కాలం గడపడం శోచనీయమని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

# చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం

మొదటి పేజీ తరువాయి...

ఆకర్షించేందుకే ఎంఎస్ ఎంఈ పాలసీని తీసుకొచ్చామన్నారు. పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ లో పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు పెడతామన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ప్రతియేటా లక్ష మంది ఇంజనీరు బయటకు వస్తున్నారు.. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా చేస్తామన్నారు. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవని రేవంత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడిరది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడిరచారు. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా



ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు' అని సీఎం పేర్కొన్నారు. రైతన్నలు వ్యవసాయాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. 'రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. అయినా వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ప్రజల కోసమే పని చేసే సర్కారిది. ప్రజలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం అని రేవంత్ తెలిపారు. స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం. మహిళా సంఘాలకే స్కూల్ యూనిఫామ్ కుట్టు పని బాధ్యతలు ఇచ్చాం. యూనిఫామ్ ధరను రూ.25 నుంచి రూ.75 చేసి ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం. ఓ÷రీఓఇలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. వాటికి సంపూర్ణంగా సహకరిస్తాం అని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి ఎంఎస్‌ఎంఈల పాలసీని విడుదల చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడిరచారు. ఎంఎస్‌ఎంఈల పాలసీ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో ఎంఎస్‌ఎంఈల్లో సాంకేతికతను వాడుకోవాలి. ఎంఎస్‌ఎంఈలను కాపాడుకోవాలని రాహుల్ గాంధీ కోరారు. ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్‌ఎంఈలు. ఈ పరిశ్రమలకు చెందిన 120 మంది ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నాం. హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ప్రభుత్వ విధానం. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సీఎం సంకల్పించారు. పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక వసతులతో ఎ÷%-%లాట్ ఫ్యాక్టరీస్ ఏర్పాటు చేస్తాం. కొత్తగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం నుంచి ఆర్థిక సాయం పొందేందుకు సాంప్రదాయ, ప్రత్యామ్నాయం మార్గాలు చూశాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆర్థిక పురోభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు జరిగేలా అందుబాటులోకి తీసుకొచ్చాం అని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలతోనే ఎంఎస్‌ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చాం. చాలా రాష్ట్రాల్లో ఎంఎస్‌ఎంఈలు మూతపడ్డాయి. ఇక్కడ ఇతర రాష్ట్రాలకు విభిన్నంగా రూపొందించారు. ఎంఎస్‌ఎంఈ పాలసీ రూపొందించిన శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు. ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎంఎస్‌ఎఈలు కీలకం. దేశ జీడీపీకి, రాష్ట్ర జీడీపీకి ఎంఎస్‌ఎంఈ ఎంతో తోడ్పడుతుంది. దాదాపు రూ. 80వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకు వచ్చాయి. భారీ పరిశ్రమలకు ఎంఎస్‌ఎంఈల నుంచి పలు ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడిరచారు.

## ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమే.. జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావు

### బీజేపీపై ఖర్గే ఘాటు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని కాంగ్రెస్ విమర్శించింది. జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపిన విషయం విదితమే. దీనిపై ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ స్పందించింది. జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావని పేర్కొంది. కేంద్ర ప్రతిపాదనను అంగీకరించడానికి ఎవరూ సిద్ధపడరని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బీజేపీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ' జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావు. కేంద్రం ప్రతిపాదనను ఎవరు అంగీకరించరు. దేశంలోని సమస్యలను పక్కదారి పట్టించేందుకే జమిలి ఎన్నికల ప్రస్తావన తెస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎప్పుడు ఎన్నిక వస్తే అప్పుడు నిర్వహించాల్సిందే. జమిలి ఎన్నిక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడవదు. జమిలి ఎన్నికను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది' అని ఖర్గే స్పష్టం చేశారు. అయితే.. ఆ పార్టీ విమర్శలపై బీజేపీ మండిపడుతోంది. కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.





## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినేట్ ఓకే

మొదటి పేజీ తరువాయి...

బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. అంతా సానుకూలంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇకపోతే జమిలితో తరచూ ఎన్నికల నివారణతో పాటు, దేశంపై అధిక ఖర్చుల భారం తప్పనుంది.

**ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే చర్య: ప్రధాని మోడీ**

జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికకు కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపడంతో దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కమిటీ సిఫార్సులను ఆమోదించింది. దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ'ఎక్స్' వేదికగా స్పందించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత శక్తిమంతంగా, భాగస్వామ్యయుతంగా మార్చే కీలక ముందడుగుగా పేర్కొన్నారు. ఉన్నతస్థాయి కమిటీకి నాయకత్వం వహించినందుకు, నివేదిక రూపకల్పనలో భాగంగా అన్ని వర్గాలతో విస్తృత చర్చలు జరిపినందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అభినందనలు తెలిపారు. 'ఒక దేశం- ఒకే ఎన్నికలు' విధానాన్ని అమలు చేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియ సులభతరం అవుతుందని, తద్వారా వేగవంతమైన ఆర్థికాభివృద్ధి సాధ్యమని కమిటీ తన నివేదికలో పేర్కొంది. పదేపదే ఎన్నికల వల్ల వలస కార్మికులు పలుమార్లు ఓటేయడం కోసం సెలవులపై తమ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని.. దీంతో ఉత్పత్తిలో అంతరాయం కలుగుతోందని వెల్లడించింది. దీన్ని నివారించాలంటే జమిలి ఎన్నికలే ఏకైక పరిష్కారమని పేర్కొంది. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. 18 రాజ్యాంగ సవరణలను ప్యానల్ సిఫార్సు చేసింది.

## చంద్రయాన్ 4 మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

చర్చ జరగింది. దాంతో పాటు చంద్రయాన్ 4 మిషన్ ద్వారా 2040 నాటికి చంద్రునిపై ల్యాండింగ్ అయి, అక్కడినుంచి భూమి మీదకి సురక్షితంగా ల్యాండింగ్ కావాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. చంద్రయాన్-3 ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై దక్షిణ ధృవంపై సురక్షింగా ల్యాండింగ్ అయింది. కొన్ని రోజులపాటు మనకు సిగ్నల్స్ పంపినట్లు ఇస్రో సైంటిస్టులు తెలిపారు. కానీ కొన్నిరోజులకు అక్కడ సూర్యుడు లేకపోవడంతో ల్యాండర్ పనిచేయడం ఆగిపోవడంతో మిషన్ అక్కడితో ఆగిపోయింది. తాజాగా చంద్రయాన్ 4 ద్వారా గత మిషన్ లో చేసిన ప్రయోగాలకు కొనసాగింపుగా.. చంద్రుడి మీద ల్యాండ్ అయి అక్కడి నుంచి ప్రయోగాలకు అవసరమైన శాంపిల్స్ తిరిగి తీసుకువచ్చి సత్తా చాటాలని కేంద్ర మంత్రివర్గం భావిస్తోంది. అంతరిక్ష వాహక నౌకనుఅభివృద్ధి సహా ప్రయోగం బాధ్యతలను ఇస్రో తీసుకుంది. ప్రస్తుతం ఇస్రోలోని పద్ధతుల ద్వారా ప్రాజెక్ట్ సమర్థవంతంగా నిర్వహించాలని, పనులను సైతం ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తారు. ఆమోదం పొందిన 36 నెలల్లో మిషన్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు పడతాయని కేబినెట్ స్పష్టం చేసింది. స్వదేశీ టెక్నాలజీతో చంద్రయాన్ 4 మిషన్ ను రూపొందించి సక్సెస్ చేయాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా ఎన్నో రంగాల వారికి దీని వల్ల ఉపాధి దొరకడంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థకు సైతం దోహదపడుతుందని ఎ÷-లాన్ చేశారు. చంద్రయాన్-4 మిషన్ కోసం మొత్తం నిధుల రూ. 2104.06 కోట్ల మేర అవసరం. కాగా, చంద్రయాన్ 4 మిషన్ లాంచింగ్ వెహికల్, ఒ÷ఎఓ3 రెండు ప్రయోగ వాహకనౌకల మిషన్లు, స్పేస్ నెట్‌వర్క్ సహకారం, ప్రయోగానికి ముందు చేసే పరీక్షలకు ఖర్చు అవుతుంది. వీటితోపాటు చంద్రుని ఉపరితలంపై చంద్రయాన్ 4 ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ అయి, అక్కడ మనకు కావాల్సిన శాంపిల్స్ సేకరించి భూమికి సురక్షితంగా తిరిగి రావడం మిషన్ ఉద్దేశం. ఈ మిషన్ ద్వారా చంద్రుడి మీదకు మనుషులను పంపి అధ్యయనం కోసం శాంపిల్స్ సేకరించే అవకాశం ఉంది.

## పరారీలో ఉన్న డ్యాన్స్ మాస్టర్

మొదటి పేజీ తరువాయి...

నమోదు చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న జానీని పట్టుకునేందుకు పోలీసులు కొన్ని బృందాలుగా విడిపోయి గాలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషాపై అత్యాచారం కేసు నమోదైంది. మహిళపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఫిర్యాదు అందడంతో రాయదుర్గం స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సెక్షన్ 376తో పాటు క్రిమినల్ బెదిరింపు (506), గాయపరచడం(323) క్లాజ్ (2) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. లైంగికంగా వేధిస్తున్నారంటూ ఓ జూనియర్ డ్యాన్సర్ ఫిర్యాదు చేసింది. అత్యాచారంతో పాటు బెదిరించి కొట్టాడంటూ బాధితురాలు ఫిర్యాదులో ఆరోపించింది. ఫిర్యాదు చేసిన యువతి వయసు 21 సంవత్సరాలు అని తెలిసింది. గత కొంతకాలంగా తనపై జానీ మాస్టర్ లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని పేర్కొంది. ఘటన నార్సింగి పరిధిలో జరగడంతో కేసుని అక్కడికి బదిలీ చేశారు. ఔట్ డోర్ షూటింగులలో తనపై అత్యాచారం చేశాడని యువతి పేర్కొంది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కి కేసును ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇప్పుడీ కేసు అనేక మలుపులు తిరుగుతోంది. దీనిపై టాలీవుడ్‌లో రకరకాలుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు జానీ మాస్టర్ కేసుపై 'బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి లవ్ జిహాద్' ఆరోపణలు చేశారు. ముస్లిం యువకులు హిందూ అమ్మాయిలను ప్లాన్ ప్రకారం ట్రాప్ చేస్తున్నారు. మతం మార్చుకుని పెళ్ళి చేసుకోవాలని జానీ బాధితురాలని వేధించాడు. బాధితురాలు మైనర్‌గా ఉన్నప్పటి నుంచే జానీ వేధిస్తున్నాడని ఫిర్యాదులో తెలిపింది. బాధిత అమ్మాయికి న్యాయం జరిగేవరకు బీజేపీ అండగా ఉంటుందని బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి వెల్లడిరచారు.



## కెసిఆర్ పాలనలో అభివృద్ధి పరుగులు

### ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి: కెటిఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): పదేళ్ల కేసీఆర్ పాలనలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం అభివృద్ధిలో పరుగులు పెట్టిందని భారాస కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఇది తాను చెబుతున్న లెక్క కాదని స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారికంగా లెక్కలతో సహా వివరించిందన్నారు. కేసీఆర్‌పై బురద జల్లాలని తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ.. లెక్కలు మాత్రం అబద్ధాలు చెప్పవని కేటీఆర్ స్పష్టం చేశారు. భారాస ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తక్కువ చేసి చూపాలని ఎంత ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదన్నారు. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పాలసీలో భారాస పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావించిన అంశాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెట్టిందనటానికి కాంగ్రెస్ చెప్పిన లెక్కలే నిదర్శనమన్నారు.

## నా హయాంలో భారత్‌తో బంధం బలోపేతం

వాషింగ్టన్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): తాను దేశాధ్యక్షుడిగా ఉన్న హయాంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న సంబంధాలు మరింత పటిష్టమయ్యాయని మాజీ అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. మరీ ముఖ్యంగా రక్షణ, వ్యూహాత్మక సహకార రంగాల్లో చోటు చేసుకున్న పురోగతిని ట్రంప్ ఈ సందర్భంగా వివరించారు. ఆ క్రమంలో చైనా ప్రభావాన్ని తగ్గించేందుకు తాము చేసిన ప్రయత్నాలను సైతం వివరించారు. వివిధ సందర్భాల్లో వాణిజ్య వివాదాలు నెలకొన్నప్పటికీ.. క్వాడ్ తరహా కార్యక్రమాల ద్వారా లోతైన భద్రతా సహకారాన్ని పెంపొందించడంలో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం పటిష్టంగా ఉందని ట్రంప్ వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో యూఎస్ పర్యటనకు రానున్న భారత్ ప్రధాని నరేంద్ర మోదీతో భేటి కానున్నట్లు రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి, ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. మిచిగాన్‌లోని ఫ్లింట్ నగరంలో భారత్-అమెరికా సంబంధాలపై మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఒక అద్భుతమని ఆయన అభివర్ణించారు. వచ్చే వారం యూఎస్ వస్తున్న ఆయన తనను కలుస్తారని తెలిపారు. అయితే ప్రధాని మోదీతో తాను ఎక్కడ భేటీ అయ్యేది మాత్రం ట్రంప్ వివరించ లేదు. 2017 నుంచి 2021 మధ్య తాను అమెరికా అధ్యక్షుడిగా ఉన్నానని.. ఆ సమయంలో భారత్, అమెరికా సంబంధాలను డోనాల్డ్ ట్రంప్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే యూఎస్‌లోని హ్యూస్టన్‌లో భారత ప్రధాని 'హౌడీ మోడీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. గుజరాత్‌లో 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. మరోవైపు డెమోక్రటిక్ పార్టీ నాయకుడు, అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌తోపాటు అదే పార్టీకి చెందిన బరాక్ ఒబామాతో సైతం ప్రధాని మోదీ సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. గతేడాది అమెరికా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్ష భవనం ఘన స్వాగతం పలికిన సంగతి తెలిసిందే. సెప్టంబర్ 21 నుంచి 23 వరకు భారత ప్రధాని అమెరికాలో పర్యటించనున్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా డెలావేర్‌లో జరగనున్న క్వాడ్ సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఆ మరునాడు లాంగ్ ఐలాండ్‌లో నిర్వహించే మోదీ, యూఎస్ ప్రోగ్రెస్ టు గెదర్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు భారీగా ప్రవాసీ భారతీయులు దరఖాస్తు చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ యూఎస్ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలతో ప్రధాని భేటీ కానున్నారు. అలాగే ఐక్యరాజ్య సమితిలో సైతం ప్రధాని మోదీ ప్రసంగించ నున్నారు. ఈ ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. రిపబ్లిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల బరిలో నిలిచారు. అయితే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ట్రంప్‌పై ఇప్పటి వరకు రెండు సార్లు హత్యాయత్నం జరిగింది. వాటి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్న సంగతి తెలిసిందే. డొనాల్డ్ ట్రంప్ పై మరోసారి హత్యాయత్నం జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన తర్వాత.. ఆయన తొలిసారి ప్రచారం నిమిత్తం బయటకు వచ్చారు. ప్రచారంలో పాల్గొన్న ట్రంప్.. అధ్యక్ష పదవికి పోటీ చేయడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. వేలాది మంది మద్దతుదారులతో కలిసి ఈవెంట్‌ను నిర్వహించడం గొప్ప అనుభవం. కానీ, కార్ రేసింగ్, బుల్‌రైడ్‌లో పాల్గొనడం ఎంత ప్రమాదకరమో... అదే మాదిరిగా అధ్యక్ష రేసులోకి దిగడం కూడా అంతే ప్రమాదకరం. అధ్యక్షుడు అవుతారని అనుకున్నవారిపైనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని మించిగాన్‌లో ఏర్పాటు చేసిన ప్రచారంలో పాల్గొన్న ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఇటీవల ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లోని తన గోల్ఫ్ కోర్టులో ట్రంప్ ఆడుతుండగా.. ఆయన సమీపంలో దుండగుడు భారీ రైఫిల్‌తో సంచరించడం సంచలనం సృష్టించింది. ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరిగిందంటూ సీక్రెట్ సర్వీస్ అధికారులు ప్రకటించారు. అయితే.. ఈ ఘటనలో ట్రంప్‌కు ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ట్రంప్‌పై జరిగిన ఈ హత్యాయత్న ఘటనపై డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ స్పందించిన సంగతి తెలిసిందే. ఆయన క్షేమంగా ఉన్నట్లు సమాచారం అందిందని.. అమెరికాలో హింసకు తావులేదని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జో బైడెన్ కూడా స్పందించారు. ట్రంప్‌పై కాల్పులకు యత్నించిన నిందితుడు ర్యాన్ వెస్లీ రౌత్‌ను సీక్రెట్ సర్వీస్ సిబ్బంది అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే..గత జులైలో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి అయిన ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. నాడు ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకువెళ్లింది. వెంట్రుకవాసిలో ఆయన మృత్యువును తప్పించుకున్నారు. ఇటీవల జరిగిన కాల్పుల నుంచి తప్పించుకున్న ట్రంప్.. తాజాగా ప్రచారంతో దూసుకుపోతున్నారు.

## నల్లగొండ బీఆర్‌ఎస్ కార్యాలయం కూల్చేయండి

మొదటి పేజీ తరువాయి...

పిటిషన్ దాఖలైంది. పార్టీ కార్యాలయం కట్టిన తర్వాత ఏ రకంగా అనుమతిస్తారని హైకోర్టు ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సూటిగా ప్రశ్నించింది. కట్టకముందు అనుమతి తీసుకోవాలి కానీ కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని హైకోర్టు పిటిషనర్‌ను అడిగింది. 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేతకు గత నెల తాత్కాలికంగా బ్రేక్‌పడిరది. ఆగస్టు 11లోగా పార్టీ ఆఫీస్ కూల్చివేయాలని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు డెడ్‌లైన్ పెట్టిన సంగతి తెలిసిందే. అయితే నెల రోజులు అవుతున్నా పార్టీ ఆఫీస్ కూల్చివేతపై అధికారుల నుంచి ఎలాంటి కదలిక లేదు. పార్టీ ఆఫీస్?ను టచ్?చేస్తే అంతుచూస్తామని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్?రెడ్డి సైతం హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య పార్టీ ఆఫీస్ వివాదం పెద్ద రాజకీయ దుమారం రేపింది. పార్టీ బిల్డింగ్‌కు మున్సిపల్‌పర్మిషన్ లేదని, దాన్ని కూల్చేయాలని డీటీసీపీ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అధికారులు కూడా టెన్షన్ పడ్డారు. చివరకు బీఆర్‌ఎస్ నాయకత్వం హైకోర్టును ఆశ్రయించింది. రెగ్యులరైజేషన్ పర్మిషన్ లేనందున దీనికి ప్రత్యామ్నాయం మార్గం చూపాలని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిందని మున్సిపల్ కమిషనర్ ముసాక్ అహ్మద్ అప్పట్లో?తెలిపారు. దీంతో అప్పటికి పార్టీ ఆఫీస్ కూల్చివేత ఆగిపోయింది.

# తాళం వేసిన ఇండ్లలో చోరీలకు పాల్పడుతున్న ఘరానా దొంగల అరెస్ట్


తాళం వేసిన ఇండ్లలో చోరీ లకు పాల్పడుతున్న యువకులు......


గుంజపోగు సుధాకర్..


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ చింతమనేని శ్రీనివాస్

## నిందితులలో ఒకరిపై 60 చోరీ కేసులు

బుద్వేల్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): తాళం వేసిన ఇండ్లలో దొంగతనాలకు పాల్పడే ఘరానా దొంగను, అతనితో పాటు ఉన్న మరో ముగ్గురు దొంగలను రాజేంద్రనగర్ పోలీసులు, రాజేంద్రనగర్ సీసీఎస్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఇప్పటివరకు 60 దొంగతనాలలో అతను నిందితుడని పోలీసులు తెలిపారు . బుధవారం రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. హైదర్ గూడ లక్ష్మీ నగర్ లో మొదటి అంతస్తులో నివాసం ఉండే వ్యాపారి లోకనాథ్ రెడ్డి ఆగస్టు 28న ఇంటికి తాళం వేసి విజయవాడలో ఉండే తన కూతురు నివాసానికి వెళ్లారు. స్థానికంగా రెండు మోటార్ సైకిల్ దొంగతనం చేసుకుని వచ్చిన నిందితులు లోక్ నాథ్ రెడ్డి ఇంటి తాళాలు విరగగొట్టి 60 తులాల బంగారంతో పాటు నగదును దోచుకెళ్లారు. ఈనెల 6వ తేదీన రెండవ అంతస్తులో ఉండేవారు లోకనాథ్ రెడ్డి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటం చూసి 100 కు డయల్ చేశారు. ఆ తర్వాత లోకనాథ్ రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఆయన రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులతో పాటు రాజేంద్రనగర్ సీసీఎస్ పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలించి వేలిముద్రలను సేకరించి చోరికి పాల్పడిన కేసులో నలుగురు నిందితులను బుధవారం అరెస్టు చేశారు . వారి నుంచి 60 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

### ప్రధాన నిందితునిపై 60 దొంగతనం కేసులు :

లక్ష్మీ నగర్ లోని లోకనాథ్ రెడ్డి ఇంట్లో దొంగతనం చేసిన వారిలో ప్రధాన నిందితుడు కర్నూలు జిల్లాకు చెందిన గుంజపోగు సుధాకర్ అలియాస్ సాయి , అలియాస్ సల్మాన్ , అలియాస్ కాక, అలియాస్ డేంజర్ , అలియాస్ అంటోనీ( 33 ). ఇతను నగరంలో ఉంటాడు. ఇతని పై ఇప్పటివరకు అరవై కేసులు ఉన్నాయి. గతంలో ఇతనిపై ఆసిఫ్ నగర్ పోలీసులు పీడీ యాక్ట్ కూడా పెట్టారు. బట్ట తల ఉన్న గుంజపోగు సుధాకర్ మార్కెట్ లో విగ్గులను కొనుక్కుని వాటిని పెట్టుకుని చోరీ లకు పాల్పడుతుంటాడు. మంకీ క్యాప్ ధరించడం, పంజాబీ డ్రెస్ వేసుకొని దొంగతనం చేయడంలో సుధాకర్ దిట్ట. నంద్యాల్ లో ఐదు నెలల క్రితం దొంగతనం చేస్తూ పట్టుబడ్డాక జైలుకెళ్లి వచ్చిన తర్వాత తిరిగి రాజేంద్రనగర్, రాయదుర్గం, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లలో ఐదు దొంగతనాలకు పాల్పడ్డాడు.

### జైలులో పరిచయమై :

గుంజపోగు సుధాకర్ కు జైలులో గద్వాల ప్రాంతానికి చెందిన బండారి శాంసన్ అలియాస్ లక్కి, అలియాస్ సామ్యూల్( 22), మహారాష్ట్రకు చెందిన శనిదేవ్ సాలుంకె అలియాస్ సన్ని( 20), పంజాబ్ కు చెందిన అమర్జీత్ సింగ్ అలియాస్ అమర్(31),లు నగరంలో జీవనం సాగిస్తూ దొంగతనాలకు పాల్పడుతుంటారు. నలుగురు ఒక ముఠాగా ఏర్పడి తాళం వేసిన ఇళ్లల్లో దొంగథానాలకు పాల్పడుతూ ఉండేవారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. హైదర్ గూడ లక్ష్మీ నగర్ లో పోయిన బంగారం దొరికిందని మరి కొన్ని కేసుల్లో బంగారం దొరకాల్సి ఉందన్నారు. విలేకరుల సమావేశంలో డీసీపీ క్రైమ్స్ కే నరసింహ, రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీ శశాంక్ రెడ్డి , రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో, డిఐ విజయ్ కుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఎన్ సంజయ్ లు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు


వై శ్రీధర్

బుద్వేల్, సెప్టెంబర్18(ప్రభాత ఉదయం):రాజేంద్రనగర్లో గణేష్ నిమజ్జనం విజయవంతంగా జరిగిందని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గ కన్వీనర్ వై శ్రీధర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, చిన్నవి... పెద్దవి కలిపి 10 వేల విగ్రహాలు నిమజ్జనం చేయడం జరిగింది. పత్తి కుంట ఈ సంవత్సరం మరో ట్యాంక్ బండ్ గా కనిపించింది. ఎంతో కోలాహలం గా పండుగ వాతావరణం గా ప్రతీ రోజు వినాయక చవితి మొదలుకొని రోజు వందల విగ్రహాలు నిమజ్జనానికి రావడం జరిగింది. 3 వ రోజు ఒక క్రేన్, 5 వ రోజు రెండు క్రేన్లు, 9 వ రోజు 3 క్రేన్లు, 11 వ రోజు అనంత చతుర్దశి రోజు 4 క్రేన్లు ఏర్పాటు చేయడం జరిగింది. అధికారుల ఈ సంవత్సరం 1 నెల రోజుల ముందు సమావేశం ఏర్పాటు చేసి అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరగడానికి చేయడం జరిగింది. నిన్న మన జిల్లా కలెక్టర్ శశాంక్ , అంతకు ముందు రోజు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, అడిషనల్ సీపీ జాన్ డెవిస్ పత్తి కుంట సందర్శించడం జరిగింది. రాజేంద్రనగర్ డిప్యూటి కమిషనర్ రవికుమార్ ఎప్పటికప్పుడు పత్తి కుంట శుభ్రంగా ఉంచుతూ అధికారులందరిని సమన్వయ పరచడం జరిగింది. అదేవిధంగా రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ ఎప్పటికప్పుడు ప్రజలను కంటికి రెప్పలగా కాపాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అధికారులను ఏర్పాటు చేయడం జరిగింది. ట్రాఫిక్ వారు ఎక్సిట్ 17 ఉన్నందు వలన ట్రాఫిక్ చాలా ఉన్న కంట్రోల్ చేయడం జరిగింది. ఏసీపీ తుల శ్రీనివాస్, సీఐ కాస్ట్రో , ట్రాఫిక్ సిఐ కిరణ్ కుమార్ , ఏసీపీ బాలాజీ, అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉన్నారు. రాజేంద్రనగర్ ఈఈ నరేందర్ గౌడ్, డీఈ భద్రు, ఏఈ వెంకోబా వినాయక చవితి ముందు నుండి అన్ని ఎష్టి మేషన్లు వేసి ఏర్పాట్లు చేశారు. ప్రతీ రోజు పత్తి కుంట వద్ద ఉన్నారు . జలమండలి అధికారులు సాయి లక్ష్మి, జవహర్, మేనేజర్ జావేద్ లు మంచి నీళ్ళ సౌకర్యం కల్పించారు, శానిటేషన్ డిప్యూటీ ఈ ఈ వి. శ్రీనివాసులు పత్తి కుంట ప్రాంతాన్ని ఎక్కడకూడా చెత్త చెదారం లేకుండా శుభ్రం చేయించారు.



# జోనల్ స్థాయి కబడ్డీ పోటీలో ప్రతిభ చాటిన శివరాంపల్లి జెడ్పి హెచ్ఎస్ పాఠశాల

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18(ప్రభాత ఉదయం) జోనల్ స్థాయి కబడ్డీ పోటీలో శివరాంపల్లి ఉన్నంత పాఠశాల బాలురు బాలికలకు ఫస్ట్ సెకండ్ బహుమతులు వచ్చినాయి ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి మెమొంటోలని బహుకరించారు ఈ కార్యక్రమంలో ఎం ప్రభాకర్ రెడ్డి ,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సునీత రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్ , పాఠశాల పి ఈ డి లు గంగానాయక్, జ్యోతి,సుదర్శన్, నరసింహ చారి, జనార్ధన్ చారి, వెంకటయ్య , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ పాలిటెక్నిక్ డైరెక్టర్ డాక్టర్ కే ధర్మారెడ్డి మృతి


డాక్టర్ కె ధర్మారెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ పాలిటెక్నిక్ డైరెక్టర్ డాక్టర్ కే ధర్మారెడ్డి మృతి చెందారు. డాక్టర్ కె ధర్మారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. డాక్టర్ కె ధర్మారెడ్డి 1985లో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శాస్త్రవేత్తగా ఉద్యోగం లో చేరారు.డాక్టర్ కె. ధర్మా రెడ్డి 1989-2011 రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో పనిచేశారు, 2011-2013లో పాలెం ప్రాంతీయ పరిశోధన కేంద్రంలో ఏడిఆర్గా పనిచేశారు. విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ డైరెక్టర్గా 2013-2016 కాలంలో పనిచేశారు, 2016 లో పదవీ విరమణ చేసారు. 2016-2022 విశ్వవిద్యాలయంలో కొన్ని నెలలు కన్సల్టెంట్, తర్వాత హైదరాబాదులోని హెటెరో డ్రగ్స్, అనురాగ్ యూనివర్సిటీ లో పని చేశారు. డాక్టర్ కే ధర్మారెడ్డి విశ్వవిద్యాలయానికి, వ్యవసాయ రంగానికి చేసిన సేవలను పలువురు శాస్త్రవేత్తలు, రైతులు కొనియాడారు. డాక్టర్ కె ధర్మారెడ్డికి ఒక కూతురు కుమారుడు ఉన్నారు. బుధవారం నగరంలోని హబ్సిగూడ లో గల డాక్టర్ ధర్మారెడ్డి స్వగృహంలో పలువురు ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ధర్మారెడ్డి కూతురు విదేశాల నుండి రావాల్సి ఉండటంతో గురువారం అంత్యక్రియలు జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు.


లడ్డును అందజేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

# 2 లక్షల 70 వేల 900 పలికిన ప్రణవ భక్త సమాజం గణేష్ మండప లడ్డు

## లడ్డు వేలంపాటలో కైవసం చేసుకున్న చెట్టి గారి రోహిత్, కొలను నితీష్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ ప్రణవ భక్త సమాజం, స్వామి వివేకానంద యూత్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణనాథుడి లడ్డు 2 లక్షల 70 వేల 900 రూపాయలు ఈ లడ్డు వేలంపాటలో స్థానికులు చెట్టిగారి రోహిత్ రావ్, కోలన్ నితీష్ రెడ్డి లు లడ్డును కైవసం చేసుకున్నారు. లడ్డు కైవసం చేసుకున్నారు రోహిత్, నితీష్ రెడ్డి లను ప్రణవభక్త సమాజం ప్రతినిధులు సన్మానించారు.




రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

# ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నా

## ఎంపీ ఈటల రాజేందర్

### మల్కాజిగిరి నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి నూతంగా నిర్మించిన సెఫిల్ గూడ రైల్వే స్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా మల్కాజిగిరి నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను. రైల్వే అధికారుల దృష్టికి ఇదివరకే పలు సమస్యల పరిష్కారం కోసం సంప్రదించాను పార్లమెంటు సభ్యులు అనుభవజ్ఞులైన ఈటెల రాజేందర్ సహకారంతో మున్ముందు నియోజక వర్గ అభివృద్ధికి కలసి పనిచేస్తాననితెలిపారు. ఈ రైల్వే స్టేషన్ ప్రాజెక్టు ఖర్చు2.23 కోట్లు కాగా బిల్డింగ్ ఖర్చు 1.86 కోట్లతో నిర్మించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సునీత రాము యాదవ్,శ్రవణ్, రాజ్యలక్ష్మి, రాము యాదవ్,డి ఆర్ ఎం విష్ణోయి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహిత హిల్స్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

## లక్ష 42 వేల వేల 116 రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్న చంద్రశేఖర్, 8116 కు కండువా కైవసం చేసుకున్న రాజ వర్ధన్ రెడ్డి

బండ్లగూడ, సెప్టెంబర్ 18(ప్రభాత ఉదయం) బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీరంచెరువు స్నేహిత హిల్స్ కాలనీలో నెలకొల్పిన విగ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కాలనీవాసుల నిర్వహించారు. స్నేహిత హిల్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం భాస్కర్ రెడ్డి నేతృత్వంలో కమిటీ ప్రతినిధులు ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తి తో ముందుకు సాగారు. కమిటీ ప్రతినిధులు రవీందర్ రెడ్డి, కృష్ణమూర్తి, తిరుపతయ్య గౌడ్, ప్రమోద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సిద్దు, నందు, హరిత, లత, లావణ్య, సుజాత, మాధవి,, విజయలక్ష్మి లు ప్రతిరోజు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేయడానికి సమిష్టిగా కలిసి పనిచేశారు. ఈ మండపం వద్ద ఏర్పాటుచేసిన లడ్డును కాలనీవాసి చంద్రశేఖర్ 1,42,116 రూపాయలకు, రాజ వర్ధన్ రెడ్డి కండువాను 8116 రూపాయలకు కైవసం చేసుకున్నారు.


లడ్డు కైవసం చేసుకున్న చంద్రశేఖర్


భక్తి గీతాలు ఆలపించిన గాయానిని సన్మానిస్తున్న కమిటీ ప్రతినిధులు


స్నేహిత హిల్స్ కాలనీలో కొలువుదీరిన ఘనాథుడు

## ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీపై అసభ్య పదజాలం వాడిన వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే గైక్వాడ్ పై పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు

కొత్తకోట, సెప్టెంబర్ 18(ప్రభాత ఉదయం) ఏఐసీసీ నేత భారతదేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై వివాదాస్పంద వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్రకు చెందిన శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్, బిజెపి నేత తన్వీందర్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని కొత్తకోట పోలీస్ స్టేషన్ లో బుధవారం కొత్తకోట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, బీమ పల్లి యాదవ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పి ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ... మహారాష్ట్రలోని విదర్భ జిల్లా బుల్దానా నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ ఇటీవల మహారాష్ట్రలో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ నాలుక కోస్తే రూ 11 లక్షలు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. అదేవిధంగా బిజెపి నేత తన్వీవిందర్ సింగ్ రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తానని బహిరంగంగా మాట్లాడినందున ఈ ఇద్దరి రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకొని అధికార కూటమి సభ్యులు హద్దులు దాటి అత్యంత అభ్యంతరకర మాటలతో అనుచిత వ్యాఖ్యల చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పై దాడి చేస్తామని బిజెపి నేతలు, శివసేన నేతలు హింసను ప్రోత్సహించేలా బహిరంగంగా బెదిరిస్తున్న ఈ విషయంపై ప్రధాని మంత్రి గాని కేంద్ర హెూం శాఖ మంత్రి గాని స్పందించకపోవడం దేశ ఔన్నతం దిగజార్చే చర్యనని చట్టసభలలో ఉండే సభ్యులు ఎలా ప్రవర్తించాలో ఆ నేతలకు సూచించండని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్ జే బోయోజ్,పి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, మాసన్న, సురేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి పి మోహన్ రెడ్డి, బాలకొండయ్య యాదవ్, బీసీ సెల్ శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్ రెడ్డి, నవీ హున్ రెడ్డి, శ్రీకాంత్, వల్గమాన్ శ్యామ్, ఎండి తయాబ్, లక్ష్మయ్య, యాదవ్, బాలరాజు, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు




## విద్యతోనే అభివృద్ధి: జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18(ప్రభాత ఉదయం) విద్యుత్ అనే అభివృద్ధి జరుగుతుందని అందుకోసం విద్యార్థిని విద్యార్థులు విద్యలో మంచి ప్రావీణ్యం సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ సూచించారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ధరూర్ కేజీబీవీ ను ఆకస్మికంగా సందర్శించారు.. ఈ సందర్భంగా పలు తరగతుల విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. చదువు ద్వారానే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అలంకరించవచ్చని అందుకు చదువు ఒకటే మార్గం అని తెలియజేశారు పాఠశాలలో గల వసతులకు సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం పాఠశాల నిర్వహణకు సంబంధించి ఎస్ ఓ, మహిళా ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు.



## భవాని కాలనీ లడ్డు 36 వేలకు సొంతం చేసుకున్న మహమ్మద్ షఫి

శంషాబాద్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం)శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డు లోని భవానీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డును మొహమ్మద్ షఫీ 36 వేల రూపాయలకు సొంతం చేసుకున్నారు. భవాని కాలనీలో ఏర్పాటుచేసిన విగ్రహానికి నవరాత్రి పూజల అనంతరం లడ్డు వేలంపాట నిర్వహించారు. మతసామరస్యాన్ని చాటి చెబుతూ అదే బస్తీకి చెందిన మహమ్మద్ రఫీ వేలం పాటలో పాల్గొని 36వేల రూపాయలకు లడ్డూలు ఖరీదు చేశారు. లడ్డును ఖరీదు చేసిన మహమ్మద్ రఫీ ని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు.

## సహకార బ్యాంకు పెట్రోల్ బంకును పరిశీలించిన డీజీఎం

ధరూర్,సెప్టెంబరు 18 (ప్రభాత ఉదయం): మండల కేంద్రంలోని సహకార బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ పెట్రోల్ బంక్ తోపాటు సహకార బ్యాంకును ఉమ్మడి జిల్లా డీజీఎం కృష్ణ ప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని మొట్టమొదటిసారిగా ధరూర్ మండల కేంద్రంలో సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఇండియన్ పెట్రోల్ బంక్ నిర్వహించడం జరిగిందని దీనిని సహకార బ్యాంకు రైతులతో పాటు వివిధ వ్యాపారస్తులు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ప్రభుత్వపరంగా ఏర్పాటుచేసిన మొట్టమొదటి పెట్రోల్ బంకు జోగులమ్మ జిల్లాలో ఒకే ఒకటి ఉందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను వ్యాపారస్తులను కోరారు అదేవిధంగా గత మూడు నాలుగు రోజుల కిందట నూతనంగా ధరూర్ మండల కేంద్రంలో సహకార బ్యాంకు ప్రారంభించడం జరిగిందని దీనిని ప్రతి ఒక్కరు రైతులు కార్యాలయానికి వచ్చి పంట రుణాలను తీసుకోవాలని అందుకు సంబంధించిన రైతుల కు రుణాలు అందజేయాలని ధరూర్ బ్యాంక్ సీఈఓ రాజును ఆయన ఆదేశించారు ధరూర్ సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో గోల్డ్ లోన్లు ప్రజలకు ఇచ్చే విధంగా చూస్తామని ఉమ్మడి జిల్లా డీజీఎం అన్నారు ఈ కార్యక్రమంలో గద్వాల హూ బ్రాంచ్ మేనేజర్ ఆంజనేయులు సూపర్వైజర్ రామాంజనేయులు బ్యాంక్ సిబ్బంది చాకలి వెంకటేష్ శాంతన్న పరిష తదితరులు ఈయన వెంట పాల్గొన్నారు



## తొండుపల్లి వినాయకుడి లడ్డు లక్ష అరవై వేల రూపాయలకు సొంతం చేసుకున్న శ్రీనివాస్ గౌడ్

శంషాబాద్, సెప్టెంబర్ 18( ప్రభాత ఉదయం) శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి పోచమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డును వేలంపాటలో కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ సొంతం చేసుకున్నారు. 11వ వార్డులోని పోచమ్మ దేవాలయం వద్ద 11 రోజులపాటు భక్తులచే పూజలు అందుకున్న వినాయకుడి లడ్డూను బుధవారం వేలంపాట నిర్వహించారు . వేలం పాటలో లక్ష 60 వేల రూపాయలకు లావణ్య శ్రీనివాస్ గౌడ్ హస్తగతం చేసుకున్నారు. మొదటి లడ్డు కైలాసం చేసుకున్న కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ సొంతం చేసుకోగా రెండవ లడ్డు ను ఉదారి వినయ్ ఒక లక్ష 7వేలకు కైలాసం చేసుకున్నారు. వీరిని ఉత్సాహనిర్వాకులు ఘనంగా సన్మానించారు అనంతరం వినాయకుడి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇంజమూరి అమరేందర్ గౌడ్. పారేపల్లి ఈశ్వర్ గౌడ్. కొండా పరమేష్ గౌడ్స్.దర్శన్ గౌడ్. కుమార్ గౌడ్. సురేందర్ గౌడ్ ఇంజమూరి రాజు గౌడ్. తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా ఆదిదంపతుల కళ్యాణం

కొత్తకోట, సెప్టెంబర్ 18( ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి వద్ద గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో బుధవారం పౌర్ణమి సందర్భంగా ఆదిదంపతులైన శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మహిళా భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణంలో పాల్గొని తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొని కళ్యాణ మూర్తులకు ధూపదీప నైవేద్యాలతో మహామంగళహారతి సమర్పించారు. అర్చకులు వేదమంత్రాలతో కళ్యాణం జరిపించగా భక్తజనులందరు కన్నులపండువగా జరిగిన కళ్యాణం తిలకించి తరించిపోయారు. అనంతరం ఆలయకమిటి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళా కానిస్టేబుల్ దుర్మరణం

గద్వాల,సెప్టెంబర్18(ప్రభాత ఉదయం) జోగుళాంబ గద్వాల పోలీస్ శాఖలో విషాదం చోటు చేసుకుంది. నాగార్జున సాగర్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రావణి(27) దుర్మరణం చెందింది. నాగార్జున సాగర్ డ్యాం చూడటానికి బంధువులతో కలిసి కారులో వెళ్లింది. వారు ప్రయణిస్తున్న కారును ఓ లారీ ఢీకొట్టడంతో శ్రావణి సంఘటన స్థలంలో మృతి చెందగా, అందులో ప్రయణిస్తున్న వారికి గాయలయ్యాయి. వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలం యాపర్ల గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఈశ్వరయ్య దంపతుల రెండవ కూతురు శ్రావణి 2020లో కాని స్టేబుల్ జాబ్ కు ఎంపికైంది. 2020లో వనపర్తి జిల్లా చిన్నంబావి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఆమె 2021లో కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. అప్పటి నుండి నేటి వరకు కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో చివరిగా ఆమె పాల్గొన్నది. కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా కానిస్టేబుల్గా మంచి పేరు సంపాదించుకున్నారు. కాగ ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఓ యువకుడితో వివాహ నిశ్చితార్థం జరిగిందని, ఆ యువకుడితో కలిసి నాగార్జున సాగర్ డ్యాంను చూడటానికి కారులో వెళ్లిందని గ్రామస్తులు తెలిపారు. శ్రావణి మృతి పట్ల యాపర్ల గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. శ్రావణి మృతి పట్ల జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్రావు, కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఊట్పల్లి వినాయకుడి లడ్డు 5 లక్షలకు సొంతం చేసుకున్న కౌన్సిలర్ ప్రవీణ్ గౌడ్

శంషాబాద్, సెప్టెంబర్ 18( ప్రభాత ఉదయం) ఊట్ పల్లి వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద లడ్డును స్థానిక కౌన్సిలర్ కొండ ప్రవీణ్ గౌడ్ 5 లక్షల ఒక రూపాయికి ఖరీదు చేశారు. పది రోజులపాటు వినాయకుడి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అనంతరం మంగళవారం రాత్రి వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. వినాయక ఉత్సవ నిర్వాహకులు గ్రామ పెద్దలు లడ్డూ వేలం పాట నిర్వహించారు. కోట పోటీగా సాగిన వేలం పాటలో స్థానిక కౌన్సిలర్ కొండా ప్రవీణ్ గౌడ్. ఐదు లక్షల ఒక్క రూపాయలకు చిన్న లడ్డును గోటూరి మురళి గౌడ్ ఒక లక్ష 41 వేల రూపాయలకు వినాయకుడి లడ్డూను సొంతం చేసుకున్నారు. వేలం పాటలో వినాయకుడి లడ్డు తనకు తాకడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



లడ్డు నెత్తిన పెట్టుకున్న కౌన్సిలర్ ప్రవీణ్ గౌడ్

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.